తడిసిన ప్రతి గింజను కొంటాం

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- పలు మండలాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన


డిచ్‌పల్లి మండలం సుద్దులంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి/ధర్పల్లి: అకాల వర్షాలతో దెబ్బతిన్న, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. డిచ్‌పల్లి, ధర్పల్లి మండలాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి, తప్పకుండా రైతాంగాన్ని ఆదుకుంటారని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. పంట నష్టాన్ని అధికారులు సర్వే చేస్తున్నారని, సమగ్ర నివేదిక వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్‌కు పరిస్థితి వివరిస్తామని తెలిపారు. నిజామాబాద్ ఆర్డీవో రవి, ఐసీడీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో గోపిబాబు, ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ అధికారుల పర్యటన..

సిరికొండ: మండలంలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటపొలాలను ఏవో వెంకటేష్ బుధవారం పరిశీలించారు. మండలంలో 1363 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామని ఏవో తెలిపారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్, చింతలూర్ గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి దేవిక పరిశీలించారు. మండలంలో 590ఎకరాల్లో వరి పంట, 20ఎకరాల్లో నువ్వు పంటలు నష్టపోయినట్లు ఏవో అంచనా వేశారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో అకాల వర్షాలకు వరి పంట నేలకొరిగింది. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం మొలకలు వస్తుండగా, రంగు కూడా మారుతోందని రైతులు వాపోతున్నారు. ధాన్యాన్ని ఆరబెట్టడం, కుప్పలుగా చేయడంతో కూలీలు, టార్పాలిన్ల భారం అధికమౌతోందని వారు పేర్కొంటున్నారు.




కొరట్‌పల్లిలో సంచుల్లో నింపిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే.. పెద్దవాల్గోట్‌లో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు.. చింతలూర్‌లో..

క్లుప్తంగా

రైతులను ఆదుకోవాలి

ఖలీల్‌వాడి: అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. రైతులను ఇబ్బంది పెట్టి తక్కువ ధరకు కొనుగోలు చేయాలని రైస్‌మిల్లర్లు చూస్తున్నారని ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ఓమయ్య, రఘురాం పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం అందించండి

సుభాష్‌నగర్: అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమాయోజన పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేస్తుందని, కానీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి రైతులకు పరిహారం అందజేయాలని కోరారు.

అనుమతులు లేని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్‌అర్బన్: అనుమతి లేని కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం డీఈవో దుర్గాప్రసాద్‌కి వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి,రఘురాం, జిల్లా సమితి సభ్యులు దినేష్, సుభోద్, నవీన్ పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో 53వ డివిజన్‌కు చెందిన ఆయూబ్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సంజయ్ కాంగ్రెస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు షోయబ్, ఆఫన్, అక్తర్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలోని గంగాస్థాన్ 2 రామకృష్ణ సేవా సమితి నిజామాబాద్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ తరగతులను స్థానిక కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, సమితి అధ్యక్షుడు సి సాయిప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శిబిరంలో నిర్వహించనున్న వివిధ తరగతుల ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు పెరుగుతాయన్నారు. సమితి అధ్యక్షుడు సాయిప్రసాద్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం గంగాస్థాన్ రామకృష్ణ ధ్యాన మందిరంలో నిర్వహిస్తున్న శిబిరాన్ని స్థానిక విద్యార్థులు ఉపయోగించుకుని సమాజంలో మంచి పౌరులుగా ఎదగలన్నారు. సభ్యులు రామేశ్వర్‌రెడ్డి, కోశాధికారి బచ్చు గోపాల్, రవితేజ పాల్గొన్నారు.

జడ్జిని కలిసిన లాయర్లు, డిఫెన్స్ కౌన్సిల్స్



ఖలీల్‌వాడి: నిజామాబాద్ మొదటి అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన కనకదుర్గను బుధవారం లాయర్లు, డిఫెన్స్ కౌన్సిల్స్ కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్, డిఫెన్స్ కౌన్సిల్ ఉదయ కృష్ణ, శుభం, ప్రమోద్, న్యాయవాదులు జగన్ మోహన్ గౌడ్, పిల్లి శ్రీకాంత్, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

'సభను జయప్రదం చేయండి'

ఖలీల్‌వాడి: హైదరాబాద్‌లో మే 7న జరిగే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని నిజామాబాద్ అర్బన్ బీఎస్పీ ఇన్‌చార్జి నీరడి లక్ష్మన్ పిలుపునిచ్చారు. నగరంలోని బీఎస్పీ అర్బన్ నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు జాతీయ పార్టీ అధ్యక్షురాలు మాయావతి హాజరవుతారని తెలిపారు.

రుణగ్రహీతల ఆర్థిక స్థితిగతులను పరిశీలించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎం మహేష్

నిజామాబాద్ సిటీ: మహిళ సంఘాలలో సభ్యులు రుణాలు తీసుకునే ముందు వారి ఆర్థిక స్థితిగతులను పరిశీలించాకే, రుణాలు వచ్చేలా చూడాలని ఏపీఎం మహేష్ అన్నారు. పాంగ్రాలోని మహిళా సమాఖ్య భవనంలో బుధవారం నిజామాబాద్ రూరల్ మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. సభ్యులు ఆదాయం వచ్చే వ్యాపారాలకు మాత్రమే రుణాలు ఇవ్వాలని, దీనివల్ల గ్రూప్‌కు మంచిపేరు వస్తుందన్నారు. గ్రామ సంఘాలు, స్వయం సహాయక సంఘాల పుస్తక నిర్వహణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని గ్రామ సంఘం అధ్యక్షులకు సూచించారు. సమాఖ్య అధ్యక్షురాలు మానస, కార్యదర్శి వసంత, సీసీలు పాల్గొన్నారు.

కార్మికులకు శాస్త్రీయంగా వేతనాలు ఇవ్వాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నేతలు

ఖలీల్‌వాడి: అన్ని రంగాల కార్మికులకు శాస్త్రీయంగా వేతనాలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. నగరంలోని ఎన్ఆర్ భవన్‌లో బుధవారం ఆయన మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక వర్గానికి అందుతున్న వేతనాలతో కుటుంబాలు నడపడం కష్టంగా మారిందన్నారు. అన్ని రంగాల కార్మికులకు శాస్త్రీయంగా వేతనాలను నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ నిలిపివేతకు పోరాడుదామన్నారు. నాయకులు రాజేశ్వర్, మల్లేష్, కిషన్, మురళి, సాయరెడ్డి, గంగాధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించాలి


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

సుభాష్‌నగర్: అకాల వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా రైతుల ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని, తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కులాచారి దినేష్ డిమాండ్‌చేశారు. ఈమేరకు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖను బుధవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు అందజేశారు. ఈసందర్భంగా దినేష్ మాట్లాడుతూ.. రైతులకు నష్టపరిహారం అందించే విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాసినా చలనం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కనీసం ఈసారైనా ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలని, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. నాయకులు నాయిడి రాజన్న, ద్యావ రవి, పద్మారెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గౌడ కులస్తులు



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు బుధవారం ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను జిల్లా కేంద్రంలో కలిశారు. సంఘ భవనం ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యేను వారు సన్మానించారు.

మానవత సదన్‌కు విరాళం

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని మానవత సదన్‌కు బుధవారం మెండోరా మండలానికి చెందిన మిట్టపల్లి సాయరెడ్డి, ముత్తవ్వ దంపతులు రూ. 10 వేలు విరాళంగా అందజేశారు. మెండోరా సర్పంచ్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మికం

వైభవంగా ఆలయాల వార్షికోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో శ్రీదేవీ శ్రీభూదేవీ సహిత వేంకటేశ్వరస్వామి, సత్యనారాయణస్వామి, గణపతి, ఉమామహేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ సంతాన నాగేంద్రస్వామి ఆలయాల 11వ వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా బుధవారం వేదపండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కృష్ణజ్యోతి స్వామికి పాదపూజ



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలో విశ్వశాంతి మహాయాగ మహోత్సవం నిర్వహించిన కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామికి బుధవారం రాష్ట్ర మహిళ అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ ఆకుల లలిత నివాసంలో పాదపూజ చేశారు. ఈసందర్భంగా స్వామిజీ వారిని ఆశీర్వదించారు.

డీఎస్‌పీ ముగింపు సభకు తరలిరండి



నిజామాబాద్‌నాగారం: దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపకులు డాక్టర్ విశారాదన్ మహరాజ్ స్వరాజ్య పాదయాత్ర ఈనెల 30న ముగుస్తుందని, ముగింపు సభకు తరలిరావాలని జిల్లా అధ్యక్షుడు మహిపాల్ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆయన సభ గోడపత్రులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభకు బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, విద్యార్థులు తరలిరావాలన్నారు. నాయకులు మహేష్, నితిన్, శ్రీకాంత్, రంజిత్, మోహన్, తదితరులున్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట



నగరంలో చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్‌గుప్తా.. ఐటీహబ్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి, భద్రతకు పెద్దపీట వేసిందని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన బుధవారం కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకంతో నేడు ఆడబిడ్డల పెళ్లిళ్లు ఘనంగా జరుగుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. మేయర్ నీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. 'ఇందూరు యువత' కార్యాలయం సందర్శన నగరంలోని ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని బుధవారం అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరాశ్రయుల కోసం జిల్లాలో మనశ్శాంతి కోవెల ఆశ్రమం ఏర్పాటుకి సంబంధించి తన వంతు సహకారం అందిస్తానని సంస్థ సభ్యులకు తెలిపారు. మేయర్ నీతూకిరణ్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఐటీ హబ్ పరిశీలన..

నిజామాబాద్‌లో నిర్మాణంలో ఉన్న ఐటీ హబ్ పనులను అర్బన్ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా బుధవారం పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దుబ్బ వైకుంఠదామం పనులను పరిశీలించారు.

పంట నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఇందల్వాయి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు సకాలంలో పరిహారం ఇవ్వాలని, పంటల బీమా పథకాన్ని పక్కాగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ రూరల్ ఇన్‌చార్జి భూపతిరెడ్డి డిమాండ్ చేశారు. అదిలాబాద్ వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి స్వగతం పలికేందుకు బుధవారం ఆయన ఇందల్వాయి టోల్‌ప్లాజాకు వచ్చారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రైతుల కష్టాలను చూడకుండా ఏదో సాధించినట్లు ప్లీనరీలు, ఆత్మీయ సమ్మేళనాల పేరుతో సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రైతుల కష్టాలను తీర్చేది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, జిల్లా నాయకులు శేఖర్‌గౌడ్, నాగేష్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాల్‌రాజ్,సయ్యద్ ఖైసర్ తదితరులు ఉన్నారు.

ఒంటికాలిపై నిల్చొని వీవోఏల నిరసన


సిరికొండలో నిరసన తెలుపుతున్న వీవోఏలు


ఇందల్వాయి మండల కేంద్రంలో..

సిరికొండ: మండల కేంద్రంలోని స్త్రీశక్తి కార్యాలయంలో బుధవారం సమ్మెలో భాగంగా వీవోఏలు ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇందల్వాయి: మండలంలోని ఐకేపీ వీవోఏలు ఐకేపీ కార్యాలయం ఎదుట ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని, అర్హత కల్గిన వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్లు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

వాహనాల తనిఖీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలో ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో బుధవారం వాహనాల తనిఖీ చేపట్టారు. నిబంధనలు పాటించని వాహనదారులపై కేసులు నమోదు చేసి, రూ.2000 జరిమానా విధించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,800	వెండి (కిలో)	74,800
22 క్యారెట్స్	56,980	- నిజామాబాద్ బిజినెస్	


కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	30	50
బెండకాయ	20	40	గాజరుగడ్డ	15	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	20	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	12	24	బీట్‌రూట్	25	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	35	50	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1- విరూపాక్ష-1.25,4.40,7.35, 10.35
స్క్రీన్-2- దసరా-1.35 7.25
ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్)-4.35 10.25
స్క్రీన్-3 - కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.45, 1.40, 4.25, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- కిసి కా భాయ్ కిసి కీ జాన్ (హిందీ) 10.05, 1.15, 4.25, 7.35, 10.45
స్క్రీన్-2- కిస్ కా భాయ్ కిసి కీ జాన్(హిందీ) 12.05 6.20 9.30 ; విరూపాక్ష -3.15
స్క్రీన్-3- కిస్ కా భాయ్ కిసి కీ జాన్(హిందీ) 10.40; విడుదల పార్ట్-1 -1.50
ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్) -8.10
చెంగిజ్(హిందీ)-4.55; విరూపాక్ష -10.30
స్క్రీన్-4- ఈవిల్ డెడ్ రైజ్(ఇంగ్లీష్) -11.10, 10.05 (రా); శాకుంతలం-1.30; దసరా -4.35; హలో మీరా -7.50

దేవి రావణాసుర
నటరాజ్ కిసి కా భాయ్-కిసి కీ జాన్(హిందీ)
లలితామహల్ దసరా
విజయ్ విరూపాక్ష

సంక్షిప్తం

రోడ్డుపై పడ్డ చెట్టు



సిరికొండ: మండలంలోని హుస్సేన్‌నగర్ గ్రామ శివారులోగల భీంగల్-కామారెడ్డి ప్రధాన రహదారిపై మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు చెట్టు పడిపోయింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. చెట్టును తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

గణిత శాస్త్రవేత్తకు ఘన నివాళి

సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 103వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామానుజన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నరసయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

స్వేరోస్ ఫెలోషిప్‌కు ఎంపిక

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన కలిగోట కల్యాణ్ స్వేరోస్ ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన భీమ్ దీక్ష ముగింపు సభలో స్వేరోస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆయనకు ఫెలోషిప్‌ను అందజేశారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయి స్వేరో తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు వాటర్ డిస్పెన్సర్ వితరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి బుధవారం వాసవి క్లబ్ నిజామాబాద్ సభ్యులు వాటర్ డిస్పెన్సర్ అందజేశారు. ఆస్పత్రి వైద్యులు, వాసవి క్లబ్ నిజామాబాద్ సభ్యులు ప్రవీణ్, దయానంద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



సుభాష్‌నగర్: నగరంలోని శివాజీనగర్‌కు చెందిన మున్సిపల్ కార్మికుడు ఆర్మూర్ లింగం మంగళవారం మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి బీజేపీ కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం రూ.10వేల ఆర్థికసాయం, నిత్యవసర సరుకులు అందజేశారు. నాయకులు లక్ష్మీనారాయణ, పంచరెడ్డి లింగం, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.